ఆకట్టుకున్న రంగవల్లులు

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, మధుర ఉపేందర్‌రెడ్డి

బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

చంపాపేట, జనవరి 11: సంక్రాంతి వచ్చింది మహిళలకు సంబురాలు తెచ్చిందని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సంబురాలను పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీ, లింగోజిగూడ ఓల్డ్ విలేజీ, ఇంద్రనగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చాటిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన కాలనీ మహిళలు ఉమారెడ్డి, నాగలత, లలిత, పద్మ, సింధు, సృజన, ఇంద్రనగర్‌కు చెందిన మహిళలు విన్ను, పుష్ప, రమ, కవిత, అనురాధ పాల్గొన్నారు.

ఆర్కేపురం డివిజన్ పరిధిలో..

ఆర్కేపురం: సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి, సామాజిక సేవాచేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీ రామకృష్ణాపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ రామకృష్ణాపురం మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందడోకలికల్లో మునిగితేలారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మొదటి బహుమతి విజేత వైశాలికి రూ.10వేలు, రెండో బహుమతి కావ్యకు రూ.5వేలు, మూడో బహుమతి సాయి సునీతకు రూ.3 వేలు అందజేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు సాయికుమార్, అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు, సెక్రటరీ గట్టు హరీశ్, కోశాధికారి హేమాద్రి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మహిళా మండలి సభ్యులు విద్యారెడ్డి, కల్పన, లలిత, జ్యోతి, శిల్ప అజయ్, ప్రియాంక ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

శ్మశాన వాటిక పనులను పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

బడంగ్‌పేట, జనవరి11: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్ పరిధిలో శ్మశాన వాటిక పనులను కమిషనర్ సరస్వతి, డీఈ జ్యోతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి, కార్పొరేటర్లు మనోహర్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, భీమిడి స్వప్న జంగా రెడ్డి తదితరులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. శ్మశాన వాటిక పనులను త్వరగా పూర్తిచేయించాలన్నారు.

శ్రీరమణ కాలనీ అభివృద్ధికి కృషి

కార్పొరేటర్‌కు సమస్యలు
వివరిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, జనవరి 11: శ్రీ రమణ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. కాలనీ అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు శనివారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజా ధనం వృథాకాకుండా పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. రహదారి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కాంతారెడ్డి, మురళీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రైవర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలి

కాచిగూడ,జనవరి 11: ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలని ట్రాఫిక్ ఈస్ట్‌జోన్ ఏసీపీ సంపత్‌కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాచిగూడ, బర్కత్‌పురలోని ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ సంపత్‌కుమార్ హాజరై మాట్లాడుతూ డ్రైవర్లు బస్సులను బస్‌బేలోనే నిలపాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.

పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి

పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పులిమామిడి గ్రామ సమీపంలో గల చీకటి వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం బ్రోచర్‌ను తన నివాసంలో ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్త (చైర్మన్) మొకురాల రాజశేఖర్ శర్మ, ఫౌండర్ ట్రస్టీ లక్ష్మాణ శర్మ, రాజేశ్వర్ రావు, రాఘ వేంద్రరావు, వింజమూరి సుధాకర్, పాల్గొన్నారు. –కందుకూరు, జనవరి 11 :

కూడారై ఉత్సవం

కొత్తపేట సోభాగ్యపురం శ్రీ అలివేలు మంగ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా శనివారం వైభవంగా నిర్వహించిన కూడారై ఉత్సవంలో పెరుమాళ్లుకు పాయసం నైవేద్యంగా పెట్టారు. –సిటీబ్యూరో జనవరి 11

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఫ్యాకల్టీలకు సంబంధించిన కేటగిరీ 2 కింద పీహెచ్‌డీ ప్రవేశాలకు ప్రవేశపరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 24 నుంచి వచ్చే నెల 23 వరకు తమ పేర్లను నమోదు చేసుకుని దరఖాస్తులు దాఖలు చేయాలని సూచించారు. రూ.2000 అపరాధ రుసుముతో మార్చి 5వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osman ia.ac.inలో చూసుకోవాలని సూచించారు.

వైజయంతి, సప్తశతి పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, జనవరి 11 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, ఎం.వి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విహారి రచించిన జగన్నాథ పండిత రాయలు నవల సమీక్ష వ్యాసాల సంకలనంగా 'వైజయంతి' గ్రంథం ఆవిష్కరణ, సుధామ సంకలనంగా ఏడువందల సప్తపదులతో రూపొందిన సప్తశతి ఆవిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు, (ఐఎఎస్ ర) డా.కేవీ రమణాచారి విచ్చేసి జ్యోతి గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.వై. రామకృష్ణారావు, జి.వల్లీశ్వర్, సింహప్రసాద్, సీఎస్ రాంబాబు, మట్టిగుంట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఒయో రూమ్స్‌ను తొలగించాలని ఫిర్యాదు

సౌత్‌ఈస్ట్ జోన్ అదనపు డీపీసీ స్వామికి ఫిర్యాదు చేస్తున్న
కరణ్‌బాగ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యాద్రి శ్రీనివాస్

సైదాబాద్, జనవరి 11 : సైదాబాద్ కరణ్‌బాగ్ కాలనీలో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన ఒయో రూమ్స్ (లాడ్జి)ను తొలగించాలంటూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యాద్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులు సౌత్‌ఈస్ట్ డీపీసీకి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశాంతమైన కాలనీలో ఒయో రూమ్స్ మూలంగా కొత్త వ్యక్తులు, యువతీ యువకులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా సంచరిస్తుండటంతో స్థానిక మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కొత్త వ్యక్తులు కాలనీలోని రోడ్లపై తమ ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేసి, కాలనీలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసు అధికారులు జ్యోకం చేసుకొని ఒయో రూమ్స్‌ను తొలగించి నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరణ్‌బాగ్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రాజనర్సింహారెడ్డి, రవిచంద్ర, జమీల్, మధుసూధన్ రెడ్డి, త్రిమూర్తులు, రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ హోమ్ సందర్శన

చిన్నారులతో మాట్లాడుతున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ జటోతు

సైదాబాద్, జనవరి 11 : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ జటోతు శనివారం సైదాబాద్‌లోని జువైనల్ హోమ్‌ను సందర్శించారు. జువైనల్ డైరెక్టర్ కార్యాలయం ఆవరణలోని అబ్జర్వేషన్ హోం, చిల్డ్రన్స్ హోంల్లోని పరిసరాలను వంటగదులను, తరగతి గదులను, ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆర్చరీ క్రీడాకారులతో ముచ్చటించి వారి ప్రతిభను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, భోజన వ్యవస్థపై చిన్నారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు తెలిసి తెలియని వయస్సులో చేసిన నేరాలతో ఇక్కడికి వచ్చారని, ఈ సమయాన్ని శిక్ష కాలంగా కాకుండా శిక్షణగా భావించాలన్నారు. ప్రభుత్వం చిన్నారులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలన్నారు. సత్ప్రవర్తన కలిగి మంచి శిక్షణ పొందిన వారికి ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా తాను కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది చిన్నారులను తమ సొంత బిడ్డలాగా చూసుకోవాలని, వారిని సన్మార్గంలో నడిపించే విధంగా వారి కోసం పనిచేయాలని సూచించారు. జువైనల్ హోం డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ చర్వాక్, హోమ్స్ సూపరింటెండెంట్లు అప్జల్, నవీన్‌కుమార్, సంగమేశ్వర్, గోపికుమార్, జ్వాల, మైథిలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతాం

గూడూరు గ్రామ సీపీఎం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు

కందుకూరు, జనవరి 11 : మండల పరిధిలోని గూడూరు గ్రామ సీపీఎం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ తెలిపారు. శనివారం గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామ కార్యదర్శిగా ముకుల యాదయ్య, సహాయ కార్యదర్శిగా ప్రభువు, సభ్యులుగా వినోద, అనసూయ, యాదగిరి, యాదయ్య, అంజయ్య,కొమురయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ఎండగడుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతు బంధు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రజలకు మోసపూరితమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. నాయకులు గౌర శ్రీశైలం, సిద్ధం అంజయ్య పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి, జనవరి 11 : నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌కు చెందిన ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శనివారం కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీనగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కాలనీ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే బండారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జగ్గారాజు, ఉపాధ్యక్షురాలు పద్మిని, కోశాధికారి ఇందిరా, నేమూరి మహేశ్‌గౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, సత్తిరెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

ఆలయాల అభ్యున్నతికి చేయూనిస్తా..

ఉప్పల్:నియోజకవర్గంలోని ఆలయాల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ గణేష్‌నగర్‌లోని స్వ యం భూ సంజీవని ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజలు, యాగంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సలహాదారులు సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చైర్మన్ హన్మంతు, వైస్‌చైర్మన్ సత్యపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, జాయింట్ సెక్రటరీ పుల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గణేష్, శేఖర్, కోశాధికారి వెంకటేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

చర్లపల్లి, జనవరి 11: నియోజకవర్గంలోనే చర్లపల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఏఈ స్వరూప, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో చేపట్టిన పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుగౌడ్, రాజుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, భానుచందర్, శంకర్‌లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ఏఈ స్వరూపతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

పల్లెబాట పట్టిన పట్నం ప్రజలు

బస్సు ఎక్కేందుకు గుమిగూడిన ప్రయాణికులు

మన్సూరాబాద్, జనవరి 11: సంక్రాంతి పండుగ కు ప్రజలు పట్నం విడిచి పల్లెబాట పట్టారు. సొంత ఊర్లకు తరలివెళ్లేందుకు నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని జిల్లాలకు వెళ్లే బస్టాఫ్‌లు జన సంద్రాన్ని తలపించాయి. వందలాది మంది ప్రయాణికుల రాకతో ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు ప్రాంతం కిక్కిరిసిపోయింది. ప్రజలు తమ తమ గమ్యాలకు చేరుకునేందుకు ప్రభుత్వ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వరుస సెలవులు రావడంతో రెండు రోజుల ముందే ప్రజలు ఊరి బాట పట్టారు.

తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు..

నగరం నుంచి జిల్లాలకు వెళ్లేందుకు ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులోని బస్టాఫ్ వద్దకు వచ్చే ప్రయాణికులు సేద తీరేందుకు టీఎస్‌ఆర్టీసీ తాత్కాలిక షెల్టర్లను ఏర్పాటు చేసింది. దీంతో పాటు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. బస్సుల కోసం వేచి ఉన్న ప్రజలకు ఆయా జిల్లాలకు వెళ్లే బస్సుల వివరాలను తెలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిండిన బస్సులను త్వరితగతిన అక్కడి నుంచి పంపించి వేసేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలు తమ తమ గమ్యస్థానాలకు తరలివెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు.

హయత్‌నగర్‌లో ట్రాఫిక్ జామ్..

హయత్‌నగర్: సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్తున్న సందర్భంగా హయత్‌నగర్ లోని విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసినప్పటికి వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దీనికి తోడు విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నవారు ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మీదుగా హైవేపై ప్రయాణాలు కొనసాగిస్తుండడంతో వాహనదారులు, ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు అవస్థలకు గురయ్యారు.

కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఉప్పల్, జనవరి 11:కాలనీల అభివృద్ధికి కృషి చేస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు శనివారం కార్పొరేటర్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సేవలు, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం భవన నిర్మాణం చేపట్టాలని, ఈమేరకు నిధులు మంజూరు చేసేలా చూడాలని కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, కమిటీ ప్రతినిధులు అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పడాల సాయిబాబా, నాగేశ్వర్, జగన్నాథమ్, శ్రీశైలం పాల్గొన్నారు.

వాయిదాపడిన ఎంఈడీ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో వాయిదా పడిన ఎంఈడీ పరీక్షా తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేపథ్యంలో గత నెల 27న రాష్ట్రప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయి దా వేశారు. ఈ పరీక్షను తిరిగి ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్షా సమయం, పరీక్షా కేంద్రాలలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

దూరవిద్య డిగ్రీ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలు

ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సీడీఈ) ద్వారా అందించే సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ, తదితర కో ర్సుల అన్ని సంవత్సరాల సప్లిమెంటరీ ఇంటర్నల్, ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు చె ప్పారు. ఈ పరీక్షలను దూరవిద్య కేంద్రంలోనే నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, బిలిబ్ఐఎస్సీ, బీసీజే, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్‌ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 5నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11:ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామి నేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనిటిక్స్) మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 16 వరకు, బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైన్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 23 వరకు సంబంధిత కళాశాల ల్లో చెల్లించాలని చెప్పారు. అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్స్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 24 వరకు, రూ.500 అపరాధ రుసుముతో 30 వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నా రు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

నేడు స్వామి వివేకానంద జయంతి

జయంతి ఉత్సవాల ఏర్పాట్లను
పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జనవరి 11: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీ మొదటి గేటు వద్ద ఆదివారం ఉదయం నిర్వహించనున్న స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఆదివారం జరుపుకుంటున్న స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌తో పాటు పలువురు హాజరవుతారని తెలిపారు. పార్టీల కతీతంగా రాజకీయ నాయకులు, కుల సంఘాలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువజన విభాగాల ప్రతినిధులు పాల్గొని వివేకానందుడి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, యంజాల జగన్, హరీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓబన్నకు ఘన నివాళి

ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మన్సూరాబాద్, జనవరి 11: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వీరుల చరిత్రను నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి తెలిపారు. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులో స్వాతంత్ర్య సమరయోదుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఓబన్న లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని తమ హక్కుల సాధన కోసం బడుగు, బలహీనవర్గాలు పోరాటం చేయాలన్నారు. మాజీ జడ్పీటీసీ కుంజ రేణుక, నాయకులు మామిడి రాంచందర